జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 04 అక్టోబర్ 2025 పేజీలు : 14






2 లో..

చెడుపై మంచి విజయం సాధించిన పర్వదినం : ఎమ్మెల్యే వైవీర్ రెడ్డి

# కాలుష్యంతో విలవిల

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం
- ప్రజారోగ్యానికి ముప్పుగా పరిశ్రమల కాలుష్యం
- వర్షం మాటున వ్యర్థజలాలు వదులుతున్న పరిశ్రమలు
- చోద్యం చూస్తున్న టీసీపీ అధికారులు



చౌటుప్పల్ మండలంలోని కొన్ని ఫ్యాక్టరీల నిర్లక్ష్యంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇష్టారీతిన రసాయన వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ విడుదల చేస్తుండటంతో గాలి, నీరు కలుషితమవు తున్నాయి. పంట పొలాలు దెబ్బతిన్నలతో పాటు, రసాయన వ్యర్థ జలాలు మూగజీవాల పాలిట మృత్యు జలాలుగా మారాయి. నోరు లేని మూగజీవాలు కలుషిత జలాలు తాగి మృత్యువాత పడుతున్నాయి. ఈ పరిస్థితి మండలం లో ఇటీవల పెరగడంతో ప్రజలు, రైతులు, ఆందోళన చెందుతున్నారు.

**చౌటుప్పల్ అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి )**

చౌటుప్పల్ మున్సిపల్ పరిధి తంగడపల్లి రెవెన్యూ పరిధిలో గల ఓ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కలుషిత వ్యర్థ పదార్థాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వ్యర్థ రసాయనలతో కూడిన నీటిని కంపెనీ పక్కనా బహిరంగ ప్రదేశాలలో వదలడంతో ఆ ప్రాంతమంతా ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. పరిశ్ర మల నుంచి వ్యర్థ రసాయనాలను విచ్చలవిడిగా వదలి పెట్టడం వల్ల ఆ నీరు భూమిలోకి ఇంకి బోరు నీరు కూడా కలుషితం అవుతున్నాయని రైతులు చెబుతున్నారు. బోర్లలో నుంచి కలుషిత జలాలు వస్తున్నాయని, ...మిగతా 2లో ఆ



## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

2 లో..

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
ఘనంగా అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర
ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

## ఆర్థిక సహాయం

**వలిగొండ అక్టోబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండల పరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన బందారపు దయానంద్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో అందజేసిన 5,000/- వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అం దజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్
# పార్టీకి తీరని లోటు

పేద ప్రజల కోసం ఆస్తిని దారాదత్తం చేసిన మహోన్నత వ్యక్తి
ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్
మంత్రి క్యాంపు కార్యాలయంలో దామోదర్ రెడ్డి చిత్రపటానికి నివాళు లర్పించిన పార్టీ శ్రేణులు



**నల్లగొండ అక్టోబర్ 3(ప్రజా జ్యోతి)**

మాజీ మంత్రి టైగర్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మ ంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి...మిగతా 2లో



## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నివాళులు అర్పించిన జానారెడ్డి

వార్త 4లో

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

ఘనంగా అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర

ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి)

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా ఉత్సవ కమిటీ ధ్వర్యంలో నిమజ్జన ఏర్పాటు చేసిన శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పూలరదాలను సిద్ధం చేసి అమ్మవారిని అందులో ప్రతిష్టింపజేసి మేళతాళం మృగంత వాయిద్యాల మధ్య నగర పురవీధుల గుండా శోభాయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మహిళ భక్తులు కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి,పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షులు సీత శ్రీరాములు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుత్తికొండ మురళి, కార్యనిర్వాహక అధ్యక్షులు కర్నాటి గణేష్, గౌరవ అధ్యక్షులు సభ్యులు భోగస్వామి, సీత వెంకటేష్, భోగ చంద్రశేఖర్, దోర్నాల మధు, సూరపల్లి దానయ్య, బేటి మధుసూదన్, కొండ శ్రీనివాస్, కమిటీ ఉపాధ్యక్షులు పోట్ట బత్తినిబాల నరసింహ, ప్రధాన కార్యదర్శి అంబటి సాయినాథ్,కోశాధికారి పుట్టబ ర్తిని సురేష్, సహాయ కోశాధికారి ఏర్వ విగ్నేష్ కార్యవర్గ సభ్యులు కేమ నరసింహ, దోరణాల బాగున్నారు, బిల్లా రాము, కేమ విష్ణుమూర్తి, రవ్వ నవీన్, కుడికాల రాజ్ కుమార్, భేటీ నిఖిల్ ,భోగసిద్ధార్థ మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

(మొదటి పేజీ తరువాయి)

ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ.. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేద ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి అని అన్నారు.తన ఆస్తి మొత్తం పేద ప్రజల కోసం దారదత్తం చేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా ఉన్నాడని అన్నారు. ఆయన నిజంగానే టైగర్ల బతికాడని పేర్కొన్నారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నాయకులు కత్తుల కోటి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, గంగుల సైదులు, గురుజ వెంకన్న గౌడ్, కంచర్ల ఆనంద్ రెడ్డి, నల్లగొండ అశోక్, శ్రీనివాస్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చెడుపై మంచి విజయం సాధించిన పర్వదినం : ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

హాలియా,అక్టోబర్3(ప్రజా జ్యోతి) :

విజయదశమి అంటే చెడుపై మంచి విజయం సాధించిన పర్వదినము దసరా పండుగని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా గురువారం పట్టణంలోని రామాలయం నుంచి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలతో కలిసి సామూహికంగా బయలుదేరి శమీ పూజలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ స్వార్థం కల్మషం వీడనాడి ఆయురారోగ్యాలు అష్టఐశ్వర్యాలతో తలతూగాలని ఆకాంక్షించారు.అమ్మవారి దయతో ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. అభివృద్ధిలో నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అగ్రగామిలో నిలబెడతానని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు.దుర్గామాత ప్రజలందరికీ శక్తిని ప్రసాదించాలని పేర్కొన్నారు.అనంతరం పట్టణ ప్రజలతో కలిసి రావణా దహనంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రా రెడ్డి, రాజా రమేష్ యాదవ్ పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, చిట్టీపోలు యాదగిరి,కూకడాల ఆంజనేయులు,గడ్డం రమణయ్య, నకిరేకంటి సైదులు మాదిగ, రమణారెడ్డి,పొదిలి కృష్ణ,పాంపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# కాలుష్యంతో విలవిల

- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం
- ప్రజారోగ్యానికి ముప్పుగా పరిశ్రమల కాలుష్యం
- వర్షం మాటున వ్యర్థజలాలు వదులుతున్న పరిశ్రమలు
- చోద్యం చూస్తున్న టీసీపీ అధికారులు

(మొదటి పేజీ తరువాయి)

నీరు పంటలకు పారిస్తే దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా పరిశ్రమల నుంచి వస్తున్న దుర్వాసనకు గ్రామంలో ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## - ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పరిశ్రమలు వెదజల్లే కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలు నిత్యం అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు.శరీరంపై దద్దుర్లు రావడం, గొంతు నొప్పి, ఒళ్లు నొప్పులులాంటి అనేక వింత రోగాల బారిన పడుతున్నారు. గాలి కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు గురవుతున్నామని వైద్య చికిత్సల కోసం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ వేలాది రూపాయలు వైద్యసేవల కోసం ఖర్చు చేస్తూ ఆర్థికంగా చితికిపోతున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే తాము ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లిపోవాల్సి వస్తుందేమోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వర్షపు నీటి మాటున బయటకు

పరిశ్రమల్లో నిల్వ చేసిన వ్యర్థాలను సరిగ్గా శుద్ధి చేయకుండా బయటకు పంపుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. వర్షపు నీటితో పాటు రసాయన వ్యర్థాలు బయటకు మిక్స్ చేసి పంపిస్తున్నా కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు చూసీచూడనట్టుగా వ్యవరిస్తున్నారన్న అపవాదు ఉంది.

పరిశ్రమల్లో (ఈటీపీ,సీఈటీపీఎస్) సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా ..అని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే రసాయన వ్యర్థ జలాలను శుద్ధిచేసి, పర్యావరణానికి హాని కలగకుండా సురక్షితంగా విడుదల చేసేందుకు వ్యర్థ జలాల శుద్ధి కేంద్రం పని చేస్తుందా లేదా అని అధికారులు తరుచూ పర్యవేక్షించాలి. వర్షపు నీటితో రసాయన మిశ్రమ జలాలు విడిస్తే వెంటనే పరిశ్రమలపై కేసులు నమోదు చేయాలి. కానీ, అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జనార్దన్ రెడ్డి



వలిగొండ అక్టోబర్ 03(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎంపిపి చిట్టెడి జనార్దన్ రెడ్డి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి 5,000/-వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్,సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,అరూరు గౌడ సంఘం అధ్యక్షుడు కళ్లెం బాలశంకర్,కళ్లెం అంజయ్య,ఎర్ర రాము లు, నల్ల రాములు,మాటూరు మొగులయ్య,మారగొని శ్రీను, ఎర్ర నర్సింహా ,ఆముదం గణేష్,ఎర్ర మత్స్యగిరి పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో దుర్గామాత శోభయాత్ర

గుండాల అక్టోబర్ 03(ప్రజా జ్యోతి):

గుండాల మండల కేంద్రంలో దుర్గామాత మండపం వద్ద తొమ్మిది రోజులుగా దుర్గాదేవి శరన్నవరాత్రి పూజలు అందుకొని శుక్రవారం శోభయాత్రలో భాగంగా భక్తులు కోలాట బృందాలు డప్పు డోలు వాయిద్యాలతో అంగరంగ వైభవంగా అమ్మవారి శోభయాత్రలో పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ సమీపంలో ఉన్న



రామ సముద్రం చెరువు వరకు ఉత్సాహంగా పాల్గొని దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆవుల వెంకన్న సూదగాని బాలకృష్ణ బంగారోజు సోమాచారి ఆవుల సాయి ప్రసాద్ అతి శ్రీకాంత్, సుధా గాని యాదగిరి కొడపర్తి శేఖర్ పరమేశ మత్స్యగిరి అనిల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: మాజీ ఎమ్మెల్యే బొల్లం.

నడిగూడెం, అక్టోబర్,3 ప్రజా జ్యోతి:

యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీల విజేతలైన అభ్యర్థులకు నగదును ప్రధానం చేశారు. ప్రథమ బహుమతిగా మండల పరిధిలోని ఈకే పేట తండా 30 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి మండల కేంద్రానికి చెందిన లిటిల్ స్టార్ యూత్ 25వేల రూపాయలు, తృతీయ బహుమతి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ పొనుగోడు 15000 రూపాయల



నగదును గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి కాంత్ కుమార్, నిర్వాహకులు సుదీప్, శ్యామ్, క్రీడాకారులు పాల్గొన్నారు..

# దసరా పండుగ వైభవం.. సకల శుభాలు అందించే పర్వదినం..

గుండాల అక్టోబర్ 03(ప్రజా జ్యోతి):

గుండాల మండలంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి మండల కేంద్రంలో దేవాలయాల్లో దసరా ఉత్సవాలు కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు బొడ్రాయి వద్ద పూజ నిర్వహించి అనంతరం జమ్మి చెట్టుకు పూజ జరపగా ప్రజలు జమ్మిచెట్టు పాలపెట్టను దర్శించుకుని తమ కోరికలు నెరవేరాలని ఈ ఏడాదంతా





ప్రజలందరికీ మంచి జరగాలని పూజలు చేశారు ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆత్మీయంగా ఆ లింగనం చేసుకుని దసరా శు భాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వెంపటిలో కమనీయంగా దుర్గామాత శోభాయాత్ర

## రికార్డు స్థాయిలో పలికిన అమ్మవారి చీరల వేలం పాట

## అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్న గ్రామస్తులు

తుంగతుర్తి, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని వెంపటి గ్రామ రామాలయ యువత అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగా. 11 రోజులపాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం అమ్మవారి చీరలను వేలం పాట వేయగా భక్తులు రికార్డు స్థాయిలో రూ. 1లక్ష 16 రూపాయలతో అట్టి చీరలను సొంతం చేసుకున్నారు.వేలంపాటలో పాల్గొన్న భక్తులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం నిర్వహించిన కనకదుర్గమ్మ శోభాయాత్ర కమనీయంగా గ్రామంలో కొనసాగింది. కోలాట ప్రదర్శనతో పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. ఈ శోభాయాత్రలో భక్తులు ప్రజలు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా దుర్గామాత ఊరేగింపు

## నాంపల్లిలో కన్నుల పండువగా అమ్మవారి వేడుకలు



**నాంపల్లి,అక్టోబర్, 03 (ప్రజా జ్యోతి):**

శవన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గామాత విగ్రహా శోభయాత్ర వేడుకలు శుక్రవారం నాంపల్లి లో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా దుర్గామాతకు పూజలు నిర్వహించారు.అనంతరం వేలంపాట నిర్వహించారు.ఇట్టి వేలం పాటలో ముక్కుపుడకను వీరమల్ల లవయ్య రూ.60వేలు, వెండి విగ్రహా ప్రతిమను వీరమల్ల నరసింహ రూ. 33వేలు, కలశంను సతీష్ రూ. 31వేలు, అలాగే రూ. 200 నోట్ల దండ రూ.25వేలకు, మరియు రూ.20 నోట్ల దండ రూ.5వేలకు గుర్రం శ్రీను వేలం పాటలో దక్కించుకున్నారు. అలాగే అమ్మవారి పట్టు చీరలు లక్కీ డ్రాలో తీశారు.చివరి రోజు అమ్మవారి పట్టు చీర రూ.17వేలు నరేష్ దక్కించుకున్నారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం బ్యాండు మేళాల చప్పుళ్ళతో, కోలాటం ఆటపాటలతో అమ్మవారిని అంగడి బజార్లో ఎన్నడు లేని విధంగా 2025-2026 ఈ ఏడాది విద్యుత్ కాంతులతో కన్నుల పండువగా అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో అమ్మవారికి పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు.అమ్మవారి ఊరేగింపు వీక్షించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి ఆసక్తిగా వీక్షించారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నివాళులు ఆర్పించిన జానారెడ్డి

**హాలియా,అక్టోబర్3(ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సూర్యాపేట మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఈనెల 1న రాత్రి అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం సాయంత్రం ప్రజల సందర్శనార్థం తుంగతుర్తి లోని తన నివాసంలో పార్థివ దేహాన్ని ఉంచారు.సాయంత్రం నుంచి కాంగ్రెస్ నేతలు మాజీ మంత్రులు చేరుకుని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నివాళు లు ఆర్పించారు. సాయంత్రం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి తన నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి భావోద్వేగానికి లోనయ్యారు. పార్థివ దేహం పై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీతో పాటు నల్లగొండ జిల్లా ప్రజలకు తీరని లోటని జానారెడ్డి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని చెప్పారు.ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.నివాళులు అర్పించిన వారిలో గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి పలువురు నాయకులు ఉన్నారు.





# నాంపల్లిలో అలయ్ బలయ్..

### హాజరైన వెంకయ్య, కోమటిరెడ్డి, నాగార్జున, సుజనా చౌదరి

### దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్

### హాజరైన తెలంగాణ గవర్నర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

### అందరం కలిసి ఉండాలనేదే అలయ్ బలయ్ ఉద్దేశమన్న వెంకయ్యనాయుడు

**హైదరాబాద్,**

నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ ముగిసిన మరుసటి రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ ఉద్యమం సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో దత్తాత్రేయ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈరోజు అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన అతిథులకు దత్తాత్రేయ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సుప్రీంకోర్టు రిటైర్డ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీజేపీ ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్, సినీ నటులు నాగార్జున, బ్రహ్మానందం, ఏపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, సీపీఐ నేత నారాయణ, తెలంగాణ జన సమితి నేత ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత వి. హనుమంత రావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, వేష భాషలు వేరైనా మనమంతా భారతీయులమనే భావనతో ముందుకు సాగుతు న్నా మని అన్నారు. అందరం ఐక్యంగా ఉండాలనే సదుద్దేశంతో అలయ్ బలయ్ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. దత్తాత్రేయ గత ఇరవై సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్గం, జాతి పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి ప్రయత్నాలు విఫలం కావడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

# కరూర్ తొక్కిసలాట.. విజయ్ పార్టీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

తమిళనాడులోని కరూర్‌లో టీవీకే నిర్వహించిన ప్రచార ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సీబీఐ దర్యాప్తు కోరుతూ సినీ నటుడు విజయ్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను మద్రాస్ హైకోర్టు కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై మదురై బెంచ్ విచారణ జరిపింది.ఈ సందర్భంగా ధర్మాసనం విజయ్ మరియు ఆయన పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కరూర్ ఘటనపై పోలీసుల దర్యాప్తు ఇంకా ప్రారంభ దశలోనే ఉందని గుర్తు చేసింది. ఈ సమయంలోనే సీబీఐ దర్యాప్తు కోరడం సముచితం కాదని పేర్కొంది. కోర్టులను రాజకీయ వేదికలుగా మార్చవద్దని హితవు పలికింది. ఇదే అంశంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ న్యాయవాది జీఎస్ మణి దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్టు కొట్టివేసింది. విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భవిష్యత్తులో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాల్లో తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు, అంబులెన్స్ సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొంది. ప్రజల ప్రాణాల రక్షణకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. ఈ క్రమంలో ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించే వరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతి ఇవ్వరని తమిళనాడు ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.